


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం,1 అక్టోబర్ 2025
కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా
8 పేజీలు


## నకిలీ డీజిల్ రాకెట్‌ను
# పట్టుకున్న పోలీసులు






**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఇండస్ట్రియల్ ఆయిల్‌ను డీజిల్ అని చెప్పి అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్న నకిలీ డీజిల్ రాకెట్ గురించి జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు రాబడిన సమాచారంతో అప్రమత్తమై నకిలీ డీజిల్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. ఈనేరస్తులు రమణయ్యపేట ఎఫ్‌సిఐ కాలనీలో గుట్టుగా సాగిస్తున్న ఈస్థావరంపై సోమవారం అర్ధరాత్రి సర్పవరం పిఎస్ సిఐ అప్పలరాజు నేతృత్వంలో మెరుపు దాడులు నిర్వహించారు. మంగళవారం ఈమేరకు సర్పవరం పిఎస్ సిఐ అప్పల రాజు వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. రమణయ్యపేట ఎఫ్‌సిఐ కాలనీలోని ఒక అద్దె ఇంట్లో నివాసం వుంటున్న అయినంపూడి సురేష్ వర్మ అనే వ్యక్తి గత రెండు నెలలుగా ఇండస్ట్రియల్ ఆయిల్‌ను తెచ్చి అది డీజిల్ అని ఎక్కువ రేటుకి అమ్మి ప్రజలను మోసగిస్తున్నట్లు పోలీసు వారికి రాబడిన సమాచారం మేరకు సదరు ఇంటికి వెళ్ళగా అక్కడ ఎపి 39 విఎఫ్ 0113,ఎపి 39 యుడి1519, ఒడీ 17కె 9911 నెంబర్లు గల మూడుట్యాంకర్ లారీలు కనిపించాయి. ఎపి 39 యుడి 1519 నెంబరు గల లారీలో ఉన్న ఇండస్ట్రియల్ ఆయిల్‌ను మిగతా రెండు లారీల్లోకి మోటర్ సహాయంతో నింపుతున్న అక్కడ ఉన్న నలుగురు అయినంపూడి సురేష్ వర్మ, నిడదవోలుకు చెందిన మునిశెట్టి జయ ప్రకాష్, అయినాల వెంకటేష్,

- తరువాయి 2లో..

## భీమేశ్వర ఆలయంలో ఎస్పీ ప్రత్యేక పూజలు

**సామర్లకోట,మేజర్‌న్యూస్** : దేవి శరన్నవరాత్రి మహా పర్వదినాలు పురస్కరించుకుని పంచారామ క్షేత్రం బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామిని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కుటుంబ సమేతంగా స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం జిల్లా ఎస్పీకు సాదర స్వాగతం పలికారు. ముందుగా ఎస్పి దంపతులు స్వామివారిని బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆలయ నంది మండపంలో ఎస్పిదంపతులకు పండితుల ంఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## సూర్యప్రభ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించిన
# శ్రీనివాసుడు



**- దర్శించుకుని సూర్య ప్రభ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు**

**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు సూర్యప్రభవాహనంపై శ్రీనివాసుడు తిరుమల వీధుల్లో విహరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని సూర్యప్రభ రథయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూసూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈవాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకలజీవుల చైతన్యప్రభ. సూర్య మండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్య నారాయణుడు అని కొలుస్తున్నాం అనిఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగ భాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి అని ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు.

## ఓదూరులో ఘనంగా
# దుర్గాష్టమి వేడుకలు

**- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్**





**రామచంద్రపురం,మేజర్‌న్యూస్** : రామచంద్రపురం మండలం ఓదూరుగ్రామంలో వేంచేసియున్న శ్రీ గోపాలస్వామి, శ్రీసోమేశ్వరస్వామి,సీతారామ స్వామి వారి ఆలయంలో మంగళవారం దుర్గాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీసోమేశ్వరస్వామివారి ఆలయంలో లక్ష బిల్వార్చన,

- తరువాయి 2లో..

## భారీ వర్షాల కారణంగా
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఐటిడిఏ పిఓ,సబ్ కలెక్టర్ విజ్ఞప్తి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : తుఫాను ప్రభావం కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, కొండవాగులు,చెరువులు, రిజర్వాయర్లు పొంగుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్‌రాజ్, రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం నోక్వాల్ వేర్వేరు ప్రకటనల్లో మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మూడు రోజులలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఏజెన్సీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లే ప్రమాదం ఉన్నందున,ఎట్టి పరిస్థితుల్లోనూ



కాల్వలు,వాగులుదాటకూడదని హెచ్చరించారు. భారీ వర్షాల దృష్ట్యారెవెన్యూ యంత్రాంగాన్ని ముందుగానే అప్రమత్తం చేశామని,అదేవిధంగాకంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లువారుతెలిపారు. అలాగే పర్యాటకులు జలపాతాలు, వాగుల్లో దిగవద్దని, వర్షాలు తగ్గేవరకు జాగ్రత్తగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పిఠాపురం పాదగయా క్షేత్రంలో మంత్రి సుభాష్ ప్రత్యేక పూజలు



పిఠాపురం, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రం పిఠాపురం పాదగయా క్షేత్రంలో ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దేవి శరన్నవ రాత్రులను పురస్కరించుకుని శ్రీ పాదగయా క్షేత్రాన్ని సందర్శించారు. మంత్రి సుభాష్ కు ఆలయ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పాదగయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. అనంతరం శ్రీ స్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, ప్రసాదములను అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని, కూటమి ప్రభుత్వం సుపరిపాలన చిరకాలం సాగాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, కాకి సింహాద్రి , పెద్దిరెడ్ల చిట్టి, పిల్ల రమ్య జ్యోతి, కూటమి ప్రభుత్వ నాయకులు, అర్చకులు, దేవాలయ ఇన్స్పెక్టర్ కె. దత్తాత్రేయ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నావిగేషన్ లోపంతో శ్రీలంకలో చిక్కుకున్న మత్స్యకారులను

# కూటమి ప్రభుత్వం కృషితో విడుదల





కాకినాడ,మేజర్‌న్యూస్ : శ్రీలంక నుండి విడుదలై కాకినాడ చేరుకున్న మత్స్యకారులకు కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు, పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, జనసేన నాయకులు తుమ్మల బాబు శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీలంక దేశం నుండి విడుదలైన మత్స్యకారులు తమను కేంద్ర ప్రభుత్వ సహాయంతో విడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

# నిష్ఠ, సంకల్పంతో చేస్తే అద్భుతమైన దీక్ష అవుతుంది

- శ్రీ పరిపూర్ణానంద స్వామి
- శ్రీ పీఠంలో 9వ రోజు ఘనంగా 'మహాశక్తి యాగం'
- అష్టమి తిథి కావడంతో భారీగా హాజరైన భక్తులు
- కిక్కిరిసిన ఆవరణ
- 100 కోట్లు దాటిన కుంకుమార్చన కార్యక్రమం



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఈఅష్టమి తిథిరోజున అమ్మవారికినియమంతో,నిష్టతో,సంకల్పంతో వ్రతంతో చేయ గలిగితే అద్భుతమైన దీక్షగా పరిగణిం బడుతుందని శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు అన్నారు. "శ్రీపీఠం"లో 9వ రోజు అత్యంత ఘనంగా 'మహాశక్తి యాగం' కార్యక్రమం జరిగింది.జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. అష్టమి తిథి కావడంతో భారీ సంఖ్యలో మహిళా భక్తులు హాజరు కావడంతో శ్రీపీఠం ఆవరణ అంతా కిక్కిరిసిపోయింది. అందుకు తగినట్లుగా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.దారి మార్గంలో సైతం కుంకుమార్చన పూజా కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు జరిపారు. 9వ రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యాంబికా అమ్మవారిని శ్రీబగళాముఖి దేవిగా అలంకరించారు.అలాగే దేవీ కవచం, బగళాముఖి హోమంలను వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ అన్ని కష్టాలని ఓర్చుకొని తీర్చుకుని నిలబడగలిగి కుటుంబాన్ని కూడా నిలబెట్టగలిగే ఆశక్తి స్త్రీలలోనే ఉంటుందని తెలిపారు. పుట్టుకతోనే స్త్రీలో అమ్మవారి అనుగ్రహం పొందగలిగే శక్తి వచ్చేస్తుంది.అమ్మ అనుగ్రహం చాలా గొప్పది అలాంటి అనుగ్రహానికి ఎప్పుడూ నేను తపిస్తూ ఉంటానన్నారు. నవమి రోజుఅమ్మవారిని బగళాముఖిగా అర్చించుకున్నాం. అమ్మ అనుగ్రహంతో అఖండ సామ్రాజ్య యోగాన్ని ఇవ్వగలిగే మహాలక్ష్మి యొక్క స్వరూపం కలుగుతుంది అన్నారు. రేపు, ఎల్లుండి అమ్మవారిని నిజరూప దర్శనంగా సౌభాగ్య భువనేశ్వరిగా చూస్తాం. ఎల్లుండి అమ్మవారి అలంకరణతో మన దసరా కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ఆ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఏకాదశి రోజు మనందరం ఎదురుచూసే శ్రీమన్నారాయణుడి యొక్క రూపాన్ని దర్శించొచ్చు అన్నారు.ఐశ్వర్య రక్ష పొందడం కోసం శ్రీపీఠం కార్యాలయంలో అన్నదానం నిమిత్తం తగు మొత్తంలో చెల్లించి ఐశ్వర్య రక్ష కూడా పొందొచ్చు అని నిర్వాహకులు ఈసందర్భంగా తెలిపారు. మహిమాన్వితమైన మహాశక్తి యాగ ప్రసాదమైన మహాశక్తి యంత్రం కూడా అన్నదానం నిమిత్తం తగు మొత్తంలో పొందిన వారు రసీదు పొందిన వారికి ఈభాగ్యం ఉంది అన్నారు. ఐశ్వర్య రక్ష మహాశక్తి యాగ ప్రసాదంగా ఎవరైతే ఐడెంటిటీ కార్డు ఉండి రిజిస్ట్రేషన్ ఉండి మూడో రోజున హోలోగ్రాం వేయించుకున్న వారందరికీ స్వామీజీ అందజేస్తారన్నారు. పూర్తి వివరాలు శ్రీపీఠం కార్యాలయంలో రిసెప్షన్ అడిగి తెలుసుకోవాలన్నారు.హైదరాబాదుకు చెందిన ప్రముఖ నాట్య చారిని జ్యోతి మాట్లాడుతూ...శ్రీ పరిపూర్ణానంద స్వామీజీ వారికి జన్మ జన్మల రుణపడి ఉంటాను. నా జన్మ నిజంగానే సార్థకమైంది. ఇంతమందిలో నాట్యం చేయడం తెలుసు. ఇంతమంది ముందు యక్టింగ్ చేయడం తెలుసు. కానీ ఇంతమంది పరమ భక్తుల ముందు మైక్ పుచ్చుకొని మాట్లాడడం తెలియదు.

ఎంత అదృష్టం అంటే ఈ వేదిక మీద మీ అందరి ముందు ఇలా కూర్చుని గురువుగారి సమక్షంలో లలితా సహస్రం చేస్తాను. మంగళవారం పూట అష్టమి రోజు ఎంతో అద్భుతమైన అమ్మవారికి ప్రీతికరమైన రోజున నేను ఇక్కడ కూర్చుని గురువుగారి సమక్షంలో నేను లలితా సహస్రం చేసుకోవడం అంటే నేను ఎప్పుడు ఊహించలేదు అన్నారు. 9వ రోజు కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాదం అందరికీ ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు అందజేశారు.

## నకిలీ డీజిల్ రాకెట్‌ను పట్టుకున్న పోలీసులు

మొదటిపేజీ తరువాయి

గాజువాకకు చెందిన కొడవలి దుర్గారావు అను వారిని అరెస్ట్ చేసి, వీరు తక్కువ రేటుకి ఇండస్ట్రియల్ ఆయిల్‌ను తెచ్చి అది డీజిల్అని ఎక్కువ రేటుకి అమ్మి ప్రజలను మోసగిస్తున్న మూడు ట్యాంకర్ లారీలను మరియు సదరు లారీలలోని మొత్తం 20,000 లీటర్ల ఇండస్ట్రియల్ ఆయిల్‌ను అదేవిధంగా నేరానికి ఉపయోగిస్తున్న మోటర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సర్పవరం పిఎస్ సిఐ అప్పలరాజు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారు నేరస్తులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఓదూరులో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

మొదటిపేజీ తరువాయి

గోపాలస్వామివారి ఆలయంలో లక్ష తులసిపూజలు దొంతుకుర్తి ఈశ్వర శర్మ, ఖండవల్లి సూర్య నారాయణాచార్యులు నాయ కత్వంలో ఏక కాలంలో ఘనంగా జరిగాయి.రాష్ట్ర కార్మిక శాఖమంత్రి సుబాష్ స్వామివార్లను ధర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ముందుగా మంత్రి సుభాష్‌కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్రప్రజలంతాసుభిక్షంగా,సుఖ సంతోషా లతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మంత్రి సుభాష్‌తో పాటు ఆలయ అర్చకులు చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, చక్రవర్తుల శ్రీనివాస చక్రవర్తి, వేలూరి సూర్య ప్రకాశరావు, కూటమి నాయకులు కొండేపూడి సత్తిబాబు, సలాది కృష్ణ, కొండేపూడి సురేష్, మాజీ సర్పంచ్ కొండేపూడి జానకిరామయ్య, వింజమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంతర్పణలలో ప్లాస్టిక్ నిరోధానికి స్టీల్ గ్లాసులు కంచాలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ

పెరవలి, మేజర్ న్యూస్ : పండుగల సందర్భంగా ప్రతి గ్రామంలోనూ చేస్తున్న సంతర్పణలలో మంచి నీరు అందించడం కోసం ప్లాస్టిక్ గ్లాసులు భోజనాల కోసం బఫే ప్లేట్లు వాడుతున్నారని వాటికి ప్రత్యేకంగా తాము స్టీల్ గ్లాసులు స్టీల్ కంచాలు అందిస్తామని వాటిని తిరిగి శుభ్రపరచి తమకు తిరిగి ఇవ్వాలని ఏ అన్నదాన కమిటీ సంప్రదించిన తాము స్టీల్ గ్లాసులు స్టీల్ అందిస్తామని ఆ సంస్థ ప్రతినిధి భూషణం తెలియజేశారు. సెప్టెంబర్ 30వ తేదీ మంగళవారం పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామంలో శరణ్ణవరాత్రులు సందర్భంగా కోటిపల్లి వారి వీధిలో జరుగుతున్న అన్న సంతర్పణ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిరోధంగా, పర్యావరణ హితంగా, భక్తుల ఆరోగ్యం పరిరక్షించే విధంగా స్టీల్ గ్లాసులు స్టీలు పల్లాలు అందించారు. సురక్షితమైన మంచినీళ్లు స్టీల్ గ్లాసులతో అందించడం జరుగుతుంది. అదే విధంగా ఆడవారికి సిట్టింగ్‌లో అరటి ఆకులలో అన్న ప్రసాదం అందించబడుతుంది అన్నారు. మగవారికి బఫే ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్‌లలో అరటి ఆకు వేసి అన్న ప్రసాదం అందించ బడుతుంది. కావున భక్తులు ఈ మార్పును గమనించి తమకు సహకరించ ప్రార్థన అన్నారు. సమీప గ్రామాలైన మల్లేశ్వరంలో,అన్నవరప్పాడులో దసరా సందర్భంగా అన్న సంతర్పణ చేయువారు స్టీల్ గ్లాసులు కావలన్నా, స్టీల్ ప్లేట్లు కావాలన్నా మమ్ములను సంప్రదిం చగలరు అన్నారు.అదేవిధంగా ఈమహాత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే భక్తులు తమను సంప్రదించవచ్చు అన్నారు.

## శ్రీ పీఠం మహాశక్తి యాగంలో వసంత్



గండేపల్లి,మేజర్‌న్యూస్ : శరన్నవరాత్రులను పురస్కరించుకుని కాకినాడ శ్రీపీఠంలో జరుగుతున్న మహాశక్తి యాగంలో మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ పాల్గొన్నారు.స్వామి పరిపూర్ణానంద శ్రీ పీఠంలో గత 8 రోజులుగా యాగం నిర్వహిస్తున్నారు.ఈసందర్భంగా ఆయన శ్రీపీఠంలోని ఆల యాలను దర్శించుకున్నారు. ఆయన వెంట వసంత్ యువసేన సభ్యులు ఉన్నారు.

# మాదకద్రవ్యాలు నిర్మూలించే బాధ్యత అందరిది

**– ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో మాదకద్రవ్యాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ అన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, సబ్ డిఎఫ్ఓ, ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీస్ ఇన్స్పెక్టర్, ఏజెన్సీ డీఈవో, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, హార్టికల్చర్ పిహెచ్ఓ, వైద్యాధికారులు, అన్ని మండలాల ఎంపీడీవోలతో మాదకద్రవ్యాలు నిర్మూలనపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పివో స్మరణ్ రాజ్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు కోఆర్డినేషన్‌తో ఏజెన్సీ ప్రాంతంలో మాదకద్రవ్యాలు లేకుండా నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీడీవోలు, ఎస్‌హెచ్ఓలు కోఆర్డినేషన్ తో ప్రతి గ్రామంలో మాదకద్రవ్యాలు నిర్మూలించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏజెన్సీలో పోలీస్ శాఖ ద్వారా ఎన్ని చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసింది, ఏజెన్సీలో ఏ మండలాల్లో ఎక్కువ డ్రగ్స్ ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ వాడే వారిని గుర్తించి నివేదిక సమర్పించాలన్నారు. ఏజెన్సీలో ఎన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఉన్నది, యాంటీ డ్రగ్స్‌కు సంబంధించి ఎన్ని కేసులు నమోదు చేసింది ఆయన ఆరా తీశారు. గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమపాఠశాలలు,మండల పరిషత్ పాఠశాలలలో ఎంతమంది విద్యార్థులు డ్రాప్ అవుట్లు ఉన్నది నివేదిక తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏజెన్సీలో గంజాయి మొక్కలు పెంచకుండా వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యానవనశాఖ అధికారులు గ్రామాలు పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించి మాదకద్రవ్యాలు నివారించే విధంగా కృషి చేయాలన్నారు. అటవీశాఖ ద్వారా ఎక్కడ గంజాయి మొక్కలు వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గ్రామాల్లో గంజాయి నిర్మూలనకు సంబంధించిన సర్వే చేసి డేటా సమర్పించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి.సాయి ప్రశాంత్, సబ్ డిఎఫ్ఓ అనూష, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.సన్యాసి నాయుడు, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు కె.సావిత్రి, రామ్మోహన్, ఎంపీడీవో వై.రాజబాబు, పీహెచ్ఓ దేవదానం, ఉద్యానవన శాఖ అధికారి ముత్తయ్య, ఎస్ఎంఐ ఈఈ సుబ్బయ్య, డాక్టర్ కేథరిన్, గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ బి. కిషోర్, జ్యోతి రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**– దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రసాదం వితరణ**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. మంగళవారం తొమ్మిదవ రోజు శ్రీఅమ్మవారు శ్రీశ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమించ్చారు. ముందుగా అమ్మవార్కి, పార్థివేశ్వరునికి పంచామృతాభిషేకం, దేవస్థాన వేదపండితులు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కుంకుమ పూజలలో భక్తులు పాల్గొన్నారు.పెద్దాపురం పట్టణానికి చెందిన న్యాయవాదులు పెనుమత్స శ్రీధర్, నాగలక్ష్మి ప్రభావతి దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పులిహోర ప్రసాదం నైవేద్యంగా అందజేశారు.

ఈకార్యక్రమంలో పట్టణంలోని భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భవాని భక్తులు, మహిళా భక్తులు, వందలాది సంఖ్యలో అమ్మవారిని దర్శించు కున్నారు. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రసాద వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేదపండితు లు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్(నాని),రాయ విజయ్ కుమార్,సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, పాల్గొన్నారు.

# సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు రూ.1లక్ష విరాళం



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు కె.గంగవరం మండలం సొసైటీ అధ్యక్షులు నేమాని సత్యనారాయణ అలియాస్ పిండి కొట్టు సత్తిబాబు 1లక్ష రూపాయలు విరాళం అందజేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 125 మందికి పైగా నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకొని వాళ్లకు నచ్చిన కళాశాలలో చదివిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే మహిళలకు స్వయం ఉపాధి కల్పించే నిమిత్తం కుట్టు మిషన్ శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు, ఎంబ్రాయిడరీ కోర్సు, గృహ ఉత్పత్తుల తయారీ, వంటి శిక్షణలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ రూ.లక్ష రూపాయల చెక్కును అందించామని దాత సత్యనారాయణ తెలిపారు. సామాజిక బాధ్యతగా ఫౌండేషన్కు చెక్కు అందించిన దాతను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టిసత్యం ప్రత్యేకంగా అభినందించారు ఈకార్యక్రమంలో జనసేన పార్టీ కె.గంగవరం మండల అధ్యక్షులు చిర్రా రాజకుమార్, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న నిత్య అన్నదాన పథకానికి విరాళాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి మంగళవారం రాజమండ్రి,హుకుంపేటకు చెందిన గాదిరాజు అనిల్‌కుమార్ కుటుంబ సభ్యులు రూ.2,87,755లు; సఖినేటిపల్లికి చెందిన సోమిశెట్టి సీతారత్నం కుటుంబ సభ్యులు రూ.50,116లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపర్నెంట్ రాంబాబు, సిబ్బంది స్వామి వారి చిత్రపటం అందించారు.

## అక్షయ సేవా సంస్థ ఆర్థిక సహాయం అందజేత



రావులపాలెం, మేజర్‌న్యూస్ : రావులపాలెం గ్రామానికి చెందిన కాత్రేనపల్లి చంటి అను ఆమె షుగరు, బిపి కారణంగా ఒక కాలుకి ఇన్ఫెక్షన్ సోకి ఆపరేషన్ జరిగింది. ఈమెకు రెండు రోజులకు ఒకసారి డ్రెస్సింగ్ జరుగుతుంది.

ఈవిడ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో అక్షయ సేవాసంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి పదివేలు రూపాయలు, అలాగే కమల్ తేజ వెయ్యి.నల్లమిల్లి వెంకటరెడ్డి ఐదువందలు, కే.పావని ఐదు వందలు, ఎం.సుబ్బరాజు ఐదు వందలు మొత్తం 12,500 రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యుల చేతుల మీదుగా ఆమెకు ఇవ్వడం జరిగింది. దీనికి సహకరించిన సభ్యులందరికి సంస్థ తరపున ధన్యవాదములు తెలిపారు.

## టిడిపి కార్యకర్తపై వైసిపి కార్యకర్త దాడి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక గ్రామం నెల్లిపాక గ్రామంలో గల చాచా దాబాలో నెల్లిపాక గ్రామస్థుడు ఐన వైసిపి కార్యకర్త మరియు అతని కుటుంబ సభ్యులు ఇరు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం రేకెత్తేలా చేసి అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఐన దుద్దుకూరి శ్రీహరి పైన కట్టెతో దాడి చేయడం జరిగింది. దాంతో టీడీపీ కార్యకర్త శ్రీహరి అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు. ఆ దాడిలో శ్రీహరి తలకి గాయం తీవ్ర కావడంతో, హుటాహుటిన నెల్లిపాక గ్రామంలో గల ప్రభుత్వ ఆసుపత్రి తరలించడం జరిగింది. ఈ విషయంపై ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎటపాక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఐటీడీఏలో అవుట్ సోర్సింగ్ వర్కర్లు ఆందోళన



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల హాస్టల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ మండలాల్లో గిరిజన సంక్షేమ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలు, కళాశాలల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలిత సిఐటియు కార్యాలయం నుండి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలో హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో ఐటీడీఏ పిఓ స్మరణ్ రాజ్ స్పందించి హాస్టల్ వర్కర్లు సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉన్నతాధికారులకు లెటర్ రాస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పిఓస్మారణ్‌రాజ్‌కు అందించడం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో గత 30 ఏళ్ల నుండి విద్యార్థులకు వంటలు వండి పెడుతూ రోజు 12 నుండి 14 గంటల పాటు పనిచేస్తున్నారని, అలాగే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ వారికి ఇచ్చే వేతనాలు మాత్రం తక్కువ వేతనాలతో వెట్టి చాకిరీతో పనిచేస్తున్నారన్నారు. 2022లో అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలకు సంబంధించిన జీవో నెంబర్7ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఆ లిస్టు కేటగిరీలో ఉన్న వేతనాలను వారికి అమలు చేస్తున్నారన్నారు. పని ఒత్తిడితో విపరీతంగా ఉండి చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ వేతనాలు సరిపోక అనారోగ్యానికి గురై ఈ మధ్యకాలంలో అనేకమంది చనిపోయారన్నారు.

వారి స్థానంలో కొత్తవారిని నియామకం చేయడం లేదన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్లను రిక్రూట్మెంట్ చేయకపోవడం వలన పనిభారం పెరుగుతుందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె శాంతి రాజు, పొడియం లక్ష్మణ్ మాట్లాడుతూ హాస్టల్ వర్కర్స్ సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ గత ఐదేళ్లుగా వర్కర్స్ గురించి ప్రభుత్వాలు ఐటీడీఏ అధికారులు ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. శ్రమకు తగిన వేతనాలు ఇవ్వడంలేదని, వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు. అలాగే వారంలో ఒకరోజు సెలవు ఇవ్వాల్సి ఉండగా వాటిని ఇచ్చే పరిస్థితి లేదన్నారు. వర్కర్లు సమస్యలు పరిష్కారానికి పిఓ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు, కె.శాంతి రాజు, పి.లక్ష్మణ్, గిరిజన సంఘం నాయకులు కొమరం సుబ్బారావు దొర, హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమరం వీరయ్య, కారం చంద్రమ్మ, సోడి రాజమణి, కరక రాంబాబు తదితరులు పాల్గొన్నారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలియజేశారు.

# సొసైటీల బలోపేతానికి కృషి





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** వివిధ వనరుల సమకూర్చడం ద్వారా సహకార సంఘాల బలోపేతానికి తగిన విధంగా కృషి చేస్తామని సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిసిసిబి మేనేజర్ సుసాన్‌లు అన్నారు. మంగళవారం ఆత్రేయపురం సొసైటీ వద్ద నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కొంతమంది తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. సకాలంలో రుణాలు తిరిగి చెల్లిస్తే రైతులకు భారం కాకుండా ఉంటుందన్నారు. లేకుంటే రుణం వడ్డీలు కలిపి ఆర్థిక భారం అవుతుందని, ఈ విషయాలు గమనించి రుణాలు కాలపరిమితి ముగియకుండానే చెల్లిస్తే ఫలితం ఉంటుంది అన్నారు. తమ అవసరాల కోసం బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రిష కమిటీ సభ్యుడు కట్ట అనురామ్, సూపర్వైజర్ ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి ముదునూరి రామకృష్ణంరాజు, సిబ్బంది ముదునూరి రాము, అమ్మిరాజు, రైతులు పాల్గొన్నారు.

# మహిళలు ఎస్ఎన్ఎస్‌పిను సద్వినియోగం చేసుకోవాలి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మహిళలను సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా చూడడంతో ఉత్తమ సంతానం సాధ్యమవుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ఎన్ఎస్‌పిఏ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు, హెల్త్ సూపర్‌వైజర్ బి.సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలపరిధి పొడగట్లపల్లి జనిపిరెడ్డి వారిపాలెం హెల్త్ క్లినిక్ సెంటర్‌లో బి.హెచ్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లూరి క్రృష్ణంరాజు, గోపిశెట్టి సత్తిపండు, గోపిశెట్టి రామచంద్రుడు, జాలాది సహదేవుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వస్థ నారి సశక్త్ పరివార్ కార్యక్రమాలు మహిళలకు ఎంతగానో దోహదపడతాయని వీటిని సద్వినియోగం చేసుకొని పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. అనంతరం గర్భిణి, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అంగన్వాడీలు సమకూర్చిన పౌష్టికాహారాన్ని, కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసంక్రమిత వ్యాధుల నివారణకు సంబంధించి హెల్త్ సూపర్ వైజర్ కె.ఇందిర, ఎఎన్ఎం ఎన్.అనసూయ, ఎంఎల్‌హెచ్‌పి జె.కిరణ్ బేడీ,పి ప్రమీల కార్యక్రమానికి హాజరైన మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం నెలకొల్పుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కలిగినీడి సత్యవతి రాజయ్య, సఖినాల నాగజ్యోతి గణపతి, వార్డు సభ్యులు కంచర్ల జయరామక్రృష్ణ, పులగం ప్రసన్న, మాజీ సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు, నాయకులు చిలకమర్తి శివ క్రృష్ణ, జామి బలరాం, బొక్కా చిరంజీవి, కోళ్ల రాంబాబు, రాగి ఆంజనేయులు, పోలవరపు శ్రీనివాస్, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల పేదలకు అందుబాటులో నిత్యవసర, సిమెంట్ ఐరన్ ధరలు

– ఏపీఐఐసి డైరెక్టర్ పెద్దిరాజు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి, రాష్ట్ర కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల పేదలకు అందుబాటులోనిత్యవసర ధరలు, సిమెంట్ ఐరన్, మందులు ధరలు పేదలకు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర ఐ ఐ సి డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. మండలంలోని బడదనంపల్లి పంచాయతీకి చెంది లక్కవరప్పాడు గ్రామములోజీ ఎస్ టీ మీద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కిరాణా మందులు తదితర నిత్యవసర వస్తువులతో పాటు, సిమెంటు, ఐరన్ తదితర గృహ అవసర వస్తువులు మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల రేట్లు భారీగా తగ్గాయని దుకాణాలు వద్దకు వెళ్ళినప్పుడు రేట్లు ఒకటికి రెండు మార్లు తెలుసుకొని కొనుగోలు చేసి లబ్ధి పొందాలని పెద్దిరాజు తెలిపారు. మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పీఎం నరేంద్ర మోడీపేదలపై జివిస్టి భారం పడకూడదని జీఎస్టీ తగ్గించడం వల్ల పేదలకు అందుబాటులో ధరలు ఉన్నాయని, అలానే మన నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ కు ఈ సందర్భంగా అనుకోకపోతే పాడైపోతుంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామఉప సర్పంచ్ యర్రంశెట్టి సుబ్రహ్మణ్యం,, పేసా కమిటీ వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి సత్తిబాబు,, దోమడా సతీష్, ఉల్లి అప్పారావు, నీలాద్రి పండు, గున అప్పారావు, తరంబోయిన రాజు, మహిళలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారులందరికీ ఒక ఆధారిత ఈ కేవైసీ తప్పనిసరి



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** జాబ్ కార్డులో ఉన్న ప్రతి వేతనదారుడు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవలెను. కేంద్ర ప్రభుత్వం వారి యొక్క ఆదేశానుసారం అక్టోబర్ 10లోపు ప్రతి ఒక్క వేతనదారుడు తమ యొక్క ఫీల్డ్ అసిస్టెంట్లు వద్ద ఈ కేవైసీ చేయించుకోవలెను. లేనిచో వారికి పనులు కల్పన ఉండదు. ఎవరైతే ఈకేవైసీ చేయించుకుని ఉన్నారువారికి మాత్రమే పనులు కల్పించడానికి అవకాశం ఉంటుందని ఏపీఓ శ్రీనివాస తెలిపారు.

## ఏలేశ్వరం సంతోష్‌నగర్‌లో కలిసాల సంబరాలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలో దిబ్బలపాలెం సాయి నగర్లో సంతోషి మాత ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి కలిశాల మహోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సుమారు 250 మంది మహిళలు కలిశాల మహోత్సవాల్లో పాల్గొనడం జరిగిందని, భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు సంఘ డైరెక్టర్ మూది నారాయణస్వామి, మీసాల సత్యం, గునాపు అశోక్, మజ్జి రామకృష్ణ, చల్లా ప్రసాద్,ఒమ్మి కృష్ణ, కర్రి రాంబాబు,మజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చేతివాటమే అక్రమ నిర్మాణాలకు వరం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు చేతకానితనం, అధికారులు చేతివాటం కలిపి అక్రమ నిర్మాణదారులకు వరంగా మారిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను విమర్శించారు. అక్రమ నిర్మాణాల వీడియోలు, ఫోటోలు న్యాయస్థానాలకు నివేదించి అధికారులపై క్రిమినల్ కేసులకు పిటిషన్ వేస్తామని కుంజా శ్రీను మంగళవారం తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు మూడు పువ్వుల ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని, రెవెన్యూ, పంచాయతీ అధికారులు నుండి జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేసినా అక్రమ కట్టడాలపై చర్యలు మాత్రం శూన్యమని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆవేదన వ్యక్తం చేసారు. జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ బృందం అక్రమ కట్టడాలను పర్యవేక్షించి వీడియోలు, ఫొటోలు తీసుకోవడం జరుగుతుందని, ఈ ప్రక్రియ ప్రస్తుతానికి 80 శాతం పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని ఐటీడీఏ ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు పూర్తిగా రాగానే ఆధారంతో కోర్టుకు అందిస్తామని, అలాగే చట్టాలు అమలు చేయకుండా అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై క్రిమినల్ చర్యలకు పిటిషన్ వేస్తామని ఆయన తెలియజేశారు. అక్రమ కట్టడాలు ప్రక్రియ పూర్తిగా రాజకీయ అండదండలు, అధికారులు చేతి వాటంతో కొనసాగుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికే అక్రమ కట్టడాలు తొలగించాలని న్యాయస్థానాలు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీని ఆధారంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ మొదట్లో హడావుడి చేసి అక్రమ కట్టడాలు పూర్తిగా తొలగించకుండా వదిలేయడం జరిగిందని ఆయన ఆరోపించారు. చాలా చోట్ల సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరామని, కొంతమంది అక్రమ నిర్మాణదారులు స్వచ్ఛందంగా తొలగించారని, స్వచ్ఛందంగా తొలగించిన వారు మళ్లీ తిరిగి కట్టుకుంటున్నారని, దీనికి ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యమే కారణమన్నారు. కొన్ని ప్రాంతంలో అయితే తమ వద్ద ఎటువంటి అక్రమ కట్టడాలు లేవని రెవెన్యూ అధికారులు ఎండార్స్మెంట్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని, వీటన్నిటిపై న్యాయస్థానాల్లో సమాధానాలు చెప్పాల్సి ఉంటుందన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం అమలులో ఉందని తెలిసి, ఎటపాక మండలం పురుషోత్తపట్నం దేవదాయ శాఖ భూముల గురించి అసెంబ్లీలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడారని, ఏజెన్సీలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలను తొలగించాలని, వలసలు ఆపాలని ఎందుకు మాట్లాడటం లేదో తెలపాలని ఆయన డిమాండ్ చేసారు. నాన్ ట్రైబల్స్ పై ఉన్న ప్రేమ ఎమ్మెల్యేకు ఆదివాసులు మీద లేదా అని ఆయన ప్రశ్నించారు. ఆదివాసీ రిజర్వేషన్ తో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ఆదివాసీ చట్టాలు పటిష్టంగా అమలు చేయడం కోసం చట్టసభలో మాట్లాడకపోతే ఇంకా ఆదివాసులకు దిక్కు ఎవరని ఆయన ప్రశ్నించారు. అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ, పబ్లిక్‌గా ఏజెన్సీ చట్టాలను, భూ ఆక్రమిత నిషేధిత చట్టాలను ఉల్లంఘించి అక్రమ కట్టడాలు కడుతున్న నాన్ ట్రైబల్స్‌కు ఎన్ఓసి లు ఇస్తూ విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న అధికారులపై ప్రభుత్వం క్రిమినల్ కేసులు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రంపచోడవరం నియోజకవర్గంలోని రెవెన్యూ, పంచాయతీ, ఐటీడీఏ అధికారులు ఆదివాసీ చట్టాలు అమలు చేయడంలో ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తున్నారని, అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ కమిటీ సభ్యులు మోడిద నూకరాజు, చోడి ప్రదీప్ కుమార్ దొర, పీఠ ప్రసాద్, కంగల అబ్బాయి దొర,చోడి ఏడుకొండల దొర పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ దంపతులు



పెరవలి, మేజర్ న్యూస్ : కాకరపర్రు గ్రామంలో నారప్ప చెరువు వద్ద కొలువై ఉన్న శ్రీ నల్లారి వెంకమ్మ తల్లి అమ్మవారిని సెప్టెంబర్ 30వ తేదీ మంగళవారం కాకరపర్రు సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్ దంపతులు దర్శించుకుని, భక్తులతో కలిసి కుంకుమార్చన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

# తెలుగు బిషప్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షునిగా డాక్టర్ సత్య సువార్త రాజు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** తెలుగు బిషప్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి అధ్యక్షునిగా అంతర్జాతీయ వర్తమానికులు సామర్లకోట ట్రూ గాస్పల్ బాప్టిస్టు సంఘ కాపరి డాక్టర్ ఈలి సత్య సువార్త రాజు నియమితులయ్యారు. మంగళవారం సామర్లకోట బ్రౌన్ పేట ట్రూ గాస్పల్ బాప్టిస్టు సంఘం నందు తెలంగాణ, ఆంధ్ర మరియు భారత దేశానికి సంబంధించిన తెలుగు బిషప్స్ కౌన్సిల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నేషనల్ ఇండిపెండెంట్ బిషప్స్ కౌన్సిల్ ఫౌండర్ & ఛైర్మన్ ఆర్చ్ బిషప్ డాక్టర్ మార్టిన్ కాట్రగడ్డ, టిబిసి ఫౌండర్ & ఛైర్మన్ బిషప్ సాల్మన్, తెలంగాణ బిజెపి మైనార్టీ మోర్చ నాయకురాలు అల్క మనోజ్ ముఖ్య అతిథులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి తెలుగు బిషప్స్ కౌన్సిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం సామర్లకోటలో నిర్వహించడం జరుగుతుందని, దాంతోపాటు ప్రార్థన గోపురాలను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్రార్థన గోపురాలను ప్రారంభించడం జరిగిందని ఎనిమిదవ ప్రార్థన గోపురాన్ని తెలుగు బిషప్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ ద్వారా సామర్లకోటలో జీవనది ప్రార్థన మందిరాన్ని ప్రారంభించడం జరిగినట్లు పేర్కొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు బిషప్స్ కౌన్సిల్ మొట్టమొదటి అధ్యక్షునిగా ఎంపిక చేస్తూ డాక్టర్ ఈలీ సత్య సువార్త రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ




సందర్భంగా సువార్త రాజును తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలువురు బిషప్‌లు,సంఘ సభ్యులు దుస్సాలువ పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ విద్యా సాగర్, బిషప్ డాక్టర్ ఎస్.యేసు రాజు,ఆర్చ్ బిషప్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, బిషప్ డాక్టర్ శామ్యూల్, బిషప్ సుందర్ జేమ్స్, బిషప్ జాకబ్ ప్రసాద్, బిషప్ కె.టి బెంజిమెన్, బిషప్ డాక్టర్ యోహాన్ తాడి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలువురు బిషప్ లు, ఆర్చ్ బిషప్‌లు, ట్రూ గాస్పల్ బాప్టిస్ట్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# దుర్గాదేవిగా శ్రీ నూకాలమ్మ అమ్మవారి దర్శనం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారు భక్తులకు దుర్గాదేవిగా దర్శనం ఇవ్వడంజరిగింది.దశమినవరాత్రులలో భాగంగా కార్యనిర్వాహణాధికారి రాంబాబురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారి దేవస్థానంనందు దుర్గాదేవి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవస్థాన సిబ్బంది, గ్రామ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభ విజయవంతం చేయండి




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అక్టోబర్ 1న రంపచోడవరంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగే భవన నిర్మాణ కార్మికుల సంఘం రంపచోడవరం జిల్లా 1వ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు.తాపీ మేస్త్రీ సంఘం మండల అధ్యక్షులు సిగిరెడ్ల వీరబాబు,ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు రాంబాబు,భద్రం తదితరులు పిలుపునిచ్చారు. మంగళవారం రాజవొమ్మంగిలోతాపీ మేస్త్రి సంఘం నాయకులు వీరబాబు మండలంలోని మహాసభ విజయవంతం కోరుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ మహాసభకు మండలంలోని తాపీ మేస్త్రీలు,హెల్పర్లు, ప్లంబింగ్ కార్మికులు, టైల్స్ కార్మికులు, ఎలక్ట్రీషియన్, పెయింటర్స్,వివిధ భవన నిర్మాణ కార్మికులందరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు భవన నిర్మాణ కార్మికుల పాల్గొన్నారు.

# అలరించిన శ్రీనిజ నృత్యం



**కాజులూరు,మేజర్‌న్యూస్ :** దేవీ నవరాత్రులలో భాగంగా కాజులూరు మండలం కోలంక గ్రామం లో మంగళవారం శ్రీ దేవీ భక్తమండలి వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీనిజ భరతనాట్యం ప్రేక్షకులను అలరించింది. ఈ సందర్భంగా గ్రామస్థులు శ్రీనిజను అభినందించారు.

# ఆదిత్య యూనివర్సిటీలో ఘనంగా దుర్గా హెూమం



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రి పూజా కార్యక్రమంలో ఆదిత్య అధినేతలు లక్ష్మీరాజ్యం, శేషారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవాలలో భాగంగా 9వ రోజు దుర్గాష్టమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించి దుర్గ హెూమం విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య అధినేతల కుటుంబ సభ్యులు మేడపాటి భాస్కర చంద్రా రెడ్డి (భాస్కర్ రెడ్డి)దంపతులు ఆదిత్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నిష్ట, సంకల్పంతో చేస్తే అద్భుతమైన దీక్ష అవుతుంది

- శ్రీ పరిపూర్ణానంద స్వామి
- శ్రీ పీఠంలో 9వ రోజు ఘనంగా 'మహాశక్తి యాగం'
- అష్టమి తిథి కావడంతో భారీగా హాజరైన భక్తులు
- కిక్కిరిసిన ఆవరణ
- 100 కోట్లు దాటిన కుంకుమార్చన కార్యక్రమం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈఅష్టమి తిధిరోజున అమ్మవారికి నియమంతో,నిష్టతో,సంకల్పంతో వ్రతంతో చేయ గలిగితే అద్భుతమైన దీక్షగా పరిగణింపబడుతుందని శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు అన్నారు. "శ్రీపీఠం"లో 9వ రోజు అత్యంత ఘనంగా 'మహాశక్తి యాగం' కార్యక్రమం జరిగింది.జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. అష్టమి తిథి కావడంతో భారీ సంఖ్యలో మహిళా భక్తులు హాజరు కావడంతో శ్రీపీఠం ఆవరణ అంతా కిక్కిరిసిపోయింది. అందుకు తగినట్లుగా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.దారి మార్గంలో సైతం కుంకుమార్చన పూజా కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు జరిపారు. 9వ రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీబగళాముఖి దేవిగా అలంకరించారు.అలాగే దేవీ కవచం, బగళాముఖి హెూమంలను వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ సంధర్భంగా భక్తులను ఉద్దేశించి పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ అన్ని కష్టాలని ఓర్చుకొని తీర్చుకుని నిలబడగలిగి కుటుంబాన్ని కూడా నిలబెట్టగలిగే ఆశక్తి స్త్రీలలోనే ఉంటుందని తెలిపారు. పుట్టుకతోనే స్త్రీలో అమ్మవారి అనుగ్రహం పొందగలిగే శక్తి వచ్చేస్తుంది.అమ్మ అనుగ్రహం చాలా గొప్పది అలాంటి అనుగ్రహానికి ఎప్పుడూ నేను తపిస్తూ ఉంటానన్నారు. నవమి రోజుఅమ్మవారిని బగళాముఖిగా అర్చించుకున్నాం. అమ్మ అనుగ్రహంతో అఖండ సామ్రాజ్య యోగాన్ని ఇవ్వగలిగే మహాలక్ష్మి యొక్క స్వరూపం కలుగుతుంది అన్నారు. రేపు, ఎల్లుండి అమ్మవారిని నిజరూప దర్శనంగా సౌభాగ్య భువనేశ్వరిగా చూస్తాం. ఎల్లుండి అమ్మవారి అలంకరణతో మన దసరా కార్యక్రమం పూపూర్తవుతుందన్నారు. ఆ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఏకాదశి రోజు మనందరం ఎదురుచూసే శ్రీమన్నారాయణుడి యొక్క రూపాన్ని దర్శించొచ్చు అన్నారు.ఐశ్వర్య రక్ష పొందడం కోసం శ్రీపీఠం కార్యాలయంలో అన్నదానం నిమిత్తం తగు మొత్తంలో చెల్లించి ఐశ్వర్య రక్ష కూడా పొందొచ్చు అని నిర్వాహకులు ఈసందర్భంగా తెలిపారు. మహిమాన్వితమైన మహాశక్తి యాగ ప్రసాదమైన మహాశక్తి యంత్రం కూడా అన్నదానం నిమిత్తం తగు మొత్తంలో పొందిన వారు రసీదు పొందిన వారికి ఈభాగ్యం ఉంది అన్నారు. ఐశ్వర్య రక్ష మహాశక్తి యాగ ప్రసాదంగా ఎవరైతే ఐడెంటిటీ కార్డు ఉండి రిజిస్ట్రేషన్ ఉండి మూడో రోజున హెూలోగ్రాం వేయించుకున్న వారందరికీ స్వామీజీ అందజేస్తారన్నారు. పూర్తి వివరాలు శ్రీపీఠం కార్యాలయంలో రిసెప్షన్ అడిగి తెలుసుకో వాలన్నారు.హైదరాబాదుకు చెందిన ప్రముఖ నాట్య చారిని జ్యోతి మాట్లాడుతూ...శ్రీ పరిపూర్ణానంద స్వామీజీ వారికి జన్మ జన్మల రుణపడి ఉంటాను. నా జన్మ నిజంగానే సార్ధకమైంది. ఇంతమందిలో నాట్యం చేయడం తెలుసు. ఇంతమంది ముందు యక్టింగ్ చేయడం తెలుసు. కానీ ఇంతమంది పరమ భక్తుల ముందు మైక్ పుచ్చుకొని మాట్లాడడం తెలియదు. ఎంత అదృష్టం అంటే ఈ వేదిక మీద మీ అందరి ముందు ఇలా కూర్చుని గురువుగారి సమక్షంలో లలితా సహస్రం చేస్తాను. మంగళవారం పూట అష్టమి రోజు ఎంతో అద్భుతమైన అమ్మవారికి ప్రీతికరమైన రోజున నేను ఇక్కడ కూర్చుని గురువుగారి సమక్షంలో నేను లలితా సహస్రం చేసుకోవడం అంటే నేను ఎప్పుడు ఊహించలేదు అన్నారు. 9వ రోజు కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాదం అందరికీ ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు అందజేశారు.

# డొక్కా సీతమ్మ కాంటీన్‌లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

- తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో గత ఎన్నికల అనంతరం నుంచి ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు.ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు.ఈసందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్‌ని స్ఫూర్తిగా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. మంగళవారం డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500



మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులతో శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం

- అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు దర్శనం ఏర్పాట్లు
- భజన కళాకారులకు సన్మానం



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ది చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్ధానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్ధాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.మంగళవారం తొమ్మిదవ రోజు శ్రీ అమ్మవారు శ్రీశ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమించ్చారు.అమ్మవార్కి బంగారు వెండి పుష్పార్చన,పంచామృతాభిషేకం,పార్ధివేశ్వరునికిఅభిషేకం నిర్వహించారు. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు, భవానీలకు దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఎనిమిదవ రోజు పెద్దాపురం మండలం తిరుపతి గ్రామానికి చెందిన శ్రీకోదండరామ బాలభక్త భజన సమాజం,మొయిళ్ళ ఏసుబాబు బృందం,శ్రీవిఘేశ్వర భజన కళా కారుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో భజన కార్యక్రమంఅత్యంత వైభవంగా నిర్వహించారు.దేవస్ధాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ మొయిళ్ళ ఏసుబాబు బృందాన్ని శాలువతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.ఈకార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి. శాస్త్రి, ఆసాదులు రాయరామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ,శివ, శ్రీ విఘేశ్వర భజన కళాకారుల సంక్షేమసంఘంజాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాద రావు, ఉపాధ్యక్షులు ఇనుగంటి రామకృష్ణ,పిల్లా పెదకాపు, వ్యవస్థాపకులు ఎలిశెట్టి కామరాజు, కవిశేఖర నీలం శ్రీను, కంపర వీరబాబు, కన్వీనర్ ఉల్లి సత్యనారాయణ, కాశి, మజ్జి వీరబాబు, సత్తిబాబు, సత్యనారాయణ, భజన సమాజం సభ్యులు, భక్తులు, తదితరులు ఉన్నారు.సీనియర్ భజన కళాకారులు దుర్గాడ రామారావు ఆలపించిన భజన గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి.అనంతరం దేవస్ధాన ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## సంతర్పణలలో ప్లాస్టిక్ నిరోధానికి స్టీల్ గ్లాసులు కంచాలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ



**పెరవలి, మేజర్ న్యూస్ :** పండుగల సందర్భంగా ప్రతి గ్రామంలోనూ చేస్తున్న సంతర్పణలలో మంచి నీరు అందించడం కోసం ప్లాస్టిక్ గ్లాసులు భోజనాల కోసం బఫే ప్లేట్లు వాడుతున్నారని వాటికి ప్రత్యేకంగా తాము స్టీల్ గ్లాసులు స్టీల్ కంచాలు అందిస్తామని వాటిని తిరిగి శు భ్రపరచి తమకు తిరిగి ఇవ్వాలని ఏ అన్నదాన కమిటీ సంప్రదించిన తాము స్టీల్ గ్లాసులు స్టీల్ అందిస్తామని ఆ సంస్థ ప్రతినిధి భూషణం తెలియజేశారు. సెప్టెంబర్ 30వ తేదీ మంగళవారం పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామంలో శరణ్ణవరాత్రులు సందర్బంగా కోటిపల్లి వారి వీధిలో జరుగుతున్న అన్న సంతర్పణ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిరోధంగా, పర్యావరణ హితంగా, భక్తుల ఆరోగ్యం పరిరక్షించే విధంగా స్టీల్ గ్లాసులు స్టీలు పల్లాలు అందించారు. సురక్షితమైన మంచినీళ్లు స్టీల్ గ్లాసులతో అందిచడం జరుగుతుంది. అదే విధంగా ఆడవారికి సిట్టింగ్‌లో అరటి ఆకులలో అన్న ప్రసాదం అందిచబడుతుంది అన్నారు. మగవారికి బఫె ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్‌లలో అరటి ఆకు వేసి అన్న ప్రసాదం అందించ బడుతుంది. కావున భక్తులు ఈ మార్పును గమనించి తమకు సహకరించ ప్రార్ధన అన్నారు. సమీప గ్రామాలైన మల్లేశ్వరంలో,అన్నవరప్పాడులో దసరా సందర్బంగా అన్న సంతర్పణ చేయువారు స్టీల్ గ్లాసులు కావలన్నా, స్టీల్ ప్లేట్లు కావాలన్నా మమ్ములను సంప్రదిం చగలరు అన్నారు.అదేవిధంగా ఈమహోత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే భక్తులు తమను సంప్రదించవచ్చు అన్నారు.

## శ్రీ పీఠం మహాశక్తి యాగంలో వసంత్



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రులను పురష్కరించుకుని కాకినాడ శ్రీపీఠంలో జరుగుతున్న మహాశక్తి యాగంలో మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ పాల్గొన్నారు.స్వామి పరిపూర్ణానంద శ్రీ పీఠంలో గత 8 రోజులుగా యాగం నిర్వహిస్తున్నారు.ఈసందర్భంగా ఆయన శ్రీపీఠంలోని ఆల యాలను దర్శించుకున్నారు. ఆయన వెంట వసంత్ యువసేన సభ్యులు ఉన్నారు.

## గండేపల్లిలో ఘనంగా మహాచండీయాగం



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :**గండేపల్లిలో శ్రీ ఉమాచంద్ర శేఖర స్వామి దేవస్థానంలో మంగళవారం మహా చండీయాగం నిర్వహించారు.ఈకార్యక్రమంలో వేద పండితులు దుర్గావతుల సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ దుర్గాష్టమి పర్వదినాన, దేవీ నవరాత్రి సందర్భ ంగా గ్రామానికి, గ్రామం అంతా సుభక్షంగా ఉండేందుకు మహా చండీయాగం గ్రామస్తులు కొంతమంది సహాయంతో ఈకార్యక్రమం మహా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చాగంటి సత్యనారాయణ,కృష్ణమోహన్ దంప తులు పీటల మీద కూర్చుని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, ఎలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, ఇప్పర్ల బాబి,బొల్లం రెడ్డి రామకృష్ణ,గ్రామానికి చెందిన నాయకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.